www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow :

# జననినాదం

తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

శనివారం 05-09 - 2026
సంపుటి : 2 సంచిక : 127

ఆసిఫాబాద్
Asifabad


హైదరాబాద్
Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 04
వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com

## సోమగూడంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**జననినాదం,కాసిపేట 04:** మండలంలోని సోమగూడంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణులు, గొల్లభామల వేషధారణలతో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. దీంతో సోమగూడంలో పండగ వాతావరణం నెలకొంది.

## కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..

### తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్, సెప్టెంబర్ 04:** కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా వర్గపోరు లేదని, నాయకులంతా ఏకతాటిపై నిలిచి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాదరణ పొందిందని వెల్లడించారు.

2వ పేజీలో...



# కేబినెట్లోకి రాములమ్మ..!

### మంత్రి పదవి కోసం హైకమాండ్ చర్చలు సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

*హైదరాబాద్, సెప్టెంబర్ 04:* తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్ తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు.

2వ పేజీలో...

## భారత్ మమ్మల్ని ముందే హెచ్చరించింది...

### రాజకీయ ఒత్తిడికీ గురయ్యే పరిస్థితి వచ్చింది బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 04:** చైనాపై ఎక్కువగా ఆధారపడిన యూరప్.. ఇప్పుడు దాని ప్రభావాలను ఎదుర్కొంటోందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. ఈ విషయంలో భారత్ మమ్మల్ని ఎప్పుడో హెచ్చరించిందని, అప్పట్లో తాము పట్టించుకోలేదని ఆయన అంగీకరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్కి వచ్చిన బార్ట్ డి వెవరిఢల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. తక్కువ

2వ పేజీలో...

# కొండా సురేఖను తొలగించారు...

### పొంగులేటి సంగతి ఏమిటి? బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, సెప్టెంబర్04:** తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖ పై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి



2వ పేజీలో...

## వనపర్తికి రానున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**వనపర్తి04:** ఊజీఏ ప్రాజెక్టులో భాగంగా రూ. 69 కోట్లతో నిర్మించనున్న పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు సంబంధించిన పైలాన్ ను ఆవిష్కరించనున్న.అమాత్యులు..జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి తేదీ 5/09/2026 శనివారం. స్థలం వనపర్తి క్యాంపుకార్యాలయం.సమయం మధ్యాహ్నం 2 గంటలకు.1000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు,అలాగే ప్రతిపక్ష నాయకుడు హోదాలో ఉండి 1000 రోజులు అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించాలన్న సందర్భంగా రేపు నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాల నుంచి అన్ని మండల కేంద్రాల నుంచి భారీ ఎత్తున మధ్యాహ్నం 2 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున రాగలరని విజ్ఞప్తి.కొల్లాపూర్ నుంచి వనపర్తి కి వచ్చే మంత్రిగారికి స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా చిట్యాల రోడ్డులో ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ రూ . 69 కోట్లకు సంబంధించిన (ఊంఓ) హమ్ ప్రాజెక్ట్ పైలాన్ స్థలానికి చేరుకుంటాం.మంత్రుల చేతుల మీదుగా పైలాన్ను ఆవిష్కరించిన అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా రాజీవ్ చౌరస్తా కార్నర్ మీటింగులో పాల్గొంటాం



# సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

### సోషల్ మీడియా వేదికలపై కొండా సురేఖ ఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబర్ 04:** తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్లతో




2వ పేజీలో...

సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు. గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై

# సన్నబియ్యం అమ్మితే.. రేషన్ కార్డు కట్!

### లబ్ధిదారులకు మంత్రి తుమ్మల గట్టి హెచ్చరిక
### పేదలకు ఇళ్లు ఇవ్వకుంటే సర్పంచులపై చర్యలు
### పోడు భూముల సమస్యకు త్వరలో పరిష్కారం
### కరువు నేపథ్యంలో పామాయిల్ సాగుకు ప్రోత్సాహం
### రఘునాథపాలెంలో రూ.75 కోట్లతో రోడ్లు

**ఖమ్మం,సెప్టెంబర్04:** ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్నబియ్యాన్నిబయట విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని కొందరు లబ్దిదారులు బయట విక్రయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తుమ్మల తెలిపారు. ఇది




సరైన పద్ధతి కాదని, పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేయవద్దని సూచించారు. సన్నబియ్యాన్ని విక్రయిస్తున్న వారిని గుర్తిస్తే వారి రేషన్ కార్డులను రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను మంత్రి

# సీఎం సెక్యూరిటీ సమాచారం లీక్...

### కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 04:** సాధారణంగా ముఖ్యమంత్రులకు భద్రత చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించిన సమయంలో బందోబస్తుకు సంబం ధించిన అత్యంత రహస్య వివరాలను సోషల్ మీడియాలో బహిర్గతం చేసిన ఘటనలో కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ భద్రతా వివరాలను పోస్ట్ చేసినందుకుగానూ తెలుగు స్క్రైబ్ ఎక్స్ ఖాతా నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది.సీఎం రేవంత్ ప్రధాన భద్రతాధికారి (సీఎస్వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. మొదట ఈ ఫిర్యాదుతో జులై 14న ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ (క్రైమ్స్) ఆదేశాల మేరకు సమగ్ర విచారణ కోసం ఈ కేసును సిటీ సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేసి రీ-రిజిస్టర్ చేశారని సమాచారం. సీఎం రేవంత్ ప్రధాన భద్రతాధికారి (సీఎస్ వో) కేబీ ఫ్రాంక్లిన్ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 13న సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ



# రేవంత్ రెడ్డిని ఆపకపోతే మీరు ఇంట్లో కూర్చోవాల్సిందే

### బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్కు నేను ముందే చెప్పాను..
### ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 04:** "కేసీఆర్ కు ముందే చెప్పాను. రేవంత్ రెడ్డిని ఆపకపోతే మీరు ఇంట్లో కూర్చోవాల్సిందే" అని ఎంఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం సైదాబాద్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాము గతంలో బీఆర్ ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చా మని, అది నిజం అన్నారు. కానీ తాను పదే పదే బీఆర్ఎస్ అధినేత కేసీఆర కు కూడా చెబుతూనే ఉండేవాడినన్నారు.రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోండి.. లేకపోతే మీరంతా ఇళ్లలోనే కూర్చోవాల్సి వస్తుందని చెప్తుండేవాడనన్నారు. "ఇప్పుడు ముఖ్యమైన విషయం ఏమిటంటే... సీఎం సాబ్, మీరు కాస్త మరీ ఎక్కువ మర్యాదస్తుడిగామారిపోయారు. కాస్త మీ పాత దూకుడు



# కేబినెట్లోకి రాములమ్మ..!

మొదటిపేజీ తరువాయి...

దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరపున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. విజయశాంతికి అవకాశంఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది. పాలకుర్తి ఎమ్మెల్యే మమిడాల యశస్వినీ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం వర్ణికా రెడ్డి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆర్ఎస్ ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్ ఉంటే పార్టీకి ప్రయోజనంచేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్లో చేరితే హోంశాఖ కావాలనికోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్ మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# కొండా సురేఖను తొలగించారు..

మొదటిపేజీ తరువాయి...



రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి...

అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె




స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

# భారత్ మమ్మల్ని ముందే హెచ్చరించింది...

మొదటిపేజీ తరువాయి...

ధరలకే విదేశీ వస్తువులు యూరప్ మార్కెట్లోకి భారీగా రావడం వల్లే అక్కడి స్థానిక పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గడిచిన కాలం యూరపు ఒక మేలకొలుపు. చాలా కాలంగా తక్కువ ధరలకు భారీగా వస్తువులు మా మార్కెట్లోకి వచ్చాయి. దాంతో మా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి పెరిగింది. చివరికి ఆ ఆధారపడటాన్నే రాజకీయ ఒత్తిడికి ఉపయోగించే పరిస్థితి వచ్చింది" అని డివెవర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా చైనా పేరును ప్రస్తావించలేదు, కానీ చైనా నుంచే యూరప్ మార్కెట్ లోకి చౌకధరల వస్తువులు రావడంతో.. ఆయన చైనాను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేసినట్లు అందరికీ అర్థమవుతోంది. "మేం గుర్తించకముందే భారత్ ఈ ప్రమాదాన్ని చూసింది. మమ్మల్ని హెచ్చరించింది. కానీ మేమే వినలేదు" అని డి వెవర్ ఒప్పుకొన్నారు. ఒక దేశంపై ఆర్థికంగా ఎక్కువగా ఆధారపడటం భవిష్యత్లో రాజకీయ ఒత్తిడికి కారణమయ్యే అవకాశం ఉందని ఇప్పుడు యూరప్ గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా యూరప్ను చాలా కాలం కిందటే హెచ్చరించారని గుర్తు చేశారు. మీ ప్రధాని చాలా కాలం కిందటే యూరప్ను హెచ్చరించారు. కానీ అప్పట్లో ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మేం వింటున్నాం" అని బెల్జియం ప్రధాని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ను అత్యంత ముఖ్యమైన, నమ్మకమైన భాగస్వామిగా బెల్జియం చూస్తోందన్నారు. అదేవిధంగా పాకిస్థాను కీలకమైన సైనిక సామగ్రి ఇవ్వబోమంటూ ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ– బార్ట్ డి వెవర్ సమావేశాల సందర్భంగా భారత్ బెల్జియం రక్షణ రంగ సంస్థల మధ్య పది ఒప్పందాలు కుదిరాయి.

# రేవంత్ రెడ్డిని ఆపకపోతే మీరు ఇంట్లో కూర్చోవాల్సిందే

చూపించండి, ప్రజల్లోకి రండి. మిమ్మల్ని ఏ విషయం ఆపుతోందో నాకైతే అర్థం కావడం లేదు. హనుమంతరావు సాబ్, మీరేమైనా చెబుతారా వచ్చి నేను చెప్పింది తప్పు కాదు కదా మీరు కూడా నాతో ఏకీభవిస్తున్నారు కదా... మీరు ఒప్పుకుంటున్నారు... మీరొక సీనియర్ నాయకులు, మీరే ఒప్పుకున్నారంటే ఇక అంతే, నేను సరైన మాటే చెప్పాను. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, యావత్ తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ ప్రగతి సాధించాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము" అని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీపై ప్రశంసలు కురిపించారు. దేశభక్తి విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర

మొదటిపేజీ తరువాయి...

హోంమంత్రి అమిత్ షాకు ఓవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమనే ప్రచారం కేవలం కొందరి దుష్ప్రచారం మాత్రమేనన్నారు. సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. అసదుద్దీన్ ఓవైసీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్బరుద్దీన్ ఓవైసీ, అసదుద్దీన్ ఓవైసీలతో కలిసి పాతబస్తీ అభివృద్ధిపై చర్చించినట్లు చెప్పారు. గతంలో ఎంతమంది సీఎంలు ఓల్డ్ సిటీకి వచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పాతబస్తీ అభివృద్ధికి అసదుద్దీన్ ఓవైసీ ఏ ప్రతిపాదన తీసుకొచ్చినా పరిశీలించి నిధులు మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశిస్తున్నట్లు చెప్పారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## పోరుబాట'లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**జననినాదం, సిర్పూర్(టి) 04:** కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్--కాగజ్నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన పర్యటనలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీల అమలుకు బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వ తీరును ప్రజలకు



వివరిస్తూ బీఆర్ఎస్ చేపడుతున్న పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న సత్యవతి రాథోడ్

## వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటని ప్రశ్న

**మహబూబాబాద్04:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, సత్యవతి రాథోడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్, కేసముద్రం మండల కేంద్రాల్లో నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సత్యవతి రాథోడ్ గారు హెచ్చరించారు, మాటలతో కాలం గడపడం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. "వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో హామిలు అమలు కాలేదు.. ప్రజల కష్టాలు మాత్రం పెరిగాయి, ఇకనైనా ఇచ్చిన హామిలను అమలు




చేయాలి లేదంటే ప్రజల తరఫున బీఆర్ఎస్ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుంది" అని సత్యవతి రాథోడ్ గారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత , మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులుశ్రీ బానోత్ శంకర్ నాయక్ మరియు వివిధ మండలాల మాజీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు సర్పంచులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో పొడుచుకున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు



**జననినాదం,నల్గొండ04:** నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం గంగన్నపాలెంలో మూడు పార్టీల మధ్య ఘర్షణ చేలరేగింది. కత్తిపోట్లకు దారి తీసిన వైనం.. ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు సతీష్, శ్రీకాంత్, నరేష్కు కత్తిపోట్లు తగిలాయి. సతీష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం . గంగన్న పాలెం సెంటర్ లో మూడు పార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగారు. ఓ చిన్న వివాదం కాస్తా ముదిరి కత్తిపోట్లకు దారితీసిన వైనం

# కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..


మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన 22ఏ నిరోధిత భూముల వివాదంపై మంత్రి స్పందిస్తూ... ఈ సమస్య ముమ్మాటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే ఉత్పన్నమైందని మండిపడ్డారు. ఆనాటి జీవోను పునఃపరిశీలించి, సవరణలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందని, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా నిరోధిత జాబితా చిక్కులను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, డిజైన్ లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ఆరోపించిన మంత్రి వివేక్, ఈ వైఫల్యంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ప్రజలకు బహిరంగ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు ఉనికి కోసమే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, గత పదేళ్ల స్వార్థ పాలనను ప్రజలు ఇంకా మరచిపోలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# సన్నబియ్యం అమ్మితే.. రేషన్ కార్డు కట్!

మొదటిపేజీ తరువాయి...

ఆదేశించారు. ఇళ్ల ఎంపికలో రాజకీయాలకు తావులేకుండా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు అందేలా చూడటంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచుల పదవులపైనా ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, కరువు పరిస్థితులు తలెత్తే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నట్లు తుమ్మల పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. పామాయిల్ సాగును చేపట్టే రైతులకు ప్రభుత్వం అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. రఘునాథపాలెం మండల రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సాగునీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనులు చేపట్టవచ్చని తెలిపారు. అటవీ హక్కుల గుర్తింపు పట్టాలు ఉన్న రైతులకు నిబంధనల మేరకు బోరుబావుల అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తుమ్మల



హామీ ఇచ్చారు. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రఘునాథపాలెం మండలంలో రూ.75 కోట్లతో సుమారు 200 డంపర్ రోడ్లతో పాటు రైతులు పొలాలకు వెళ్లేందుకు అవసరమైన దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తూ త్వరలోనే స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు

# సీఎం సెక్యూరిటీ సమాచారం లీక్...

మొదటిపేజీ తరువాయి...

పర్యటనకు సంబంధించిన నిమిషాల వారీ పూర్తి షెడ్యూల్, భద్రతా ఏర్పాట్లపై ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, ఆర్ ఐఏ, డీజీపీ వంటి ఉన్నతాధికారులకు ఒక వైర్లెస్ సందేశం ద్వారా సమాచారం పంపాం. జెడ్ ప్లస్ (౦) కేటగిరీ భద్రతకు అనుగుణంగా చేసిన ఈ ఏర్పాట్ల సందేశంలో సీఎం బ్లడ్ గ్రూప్, సీఎస్ వ ఫోన్ నంబర్ వంటి అత్యంత సున్నితమైన అంశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటన కొనసాగుతుండగానే ఈ అత్యంత రహస్య వైర్లెస్ సమాచారాన్ని తెలుగు స్క్రైబ్ అనే ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి భద్రతాపరమైన వివరాలన్నీ బహిర్గతమయ్యాయి. నిబంధనల ప్రకారం వైర్లెస్ సందేశాలను బయటకు పొక్కనివ్వకూడదు. అయితే అధికారుల్లో ఎవరైనా అక్రమంగా ఈ సమాచారాన్ని ఆ సోషల్ మీడియా ఖాతాకు చేరవేసి ఉంటారని సీఎస్వి తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం



చేశారు. ఈ విధి నిర్వహణలో తలెత్తిన లోపం, సీఎం రేవంత్ భద్రతా ఉల్లంఘనపై నపై క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జూన్ 14న ఖైరతాబాద్ పీఎస్లో కేసు నమోదుకాగా, సమగ్ర దర్యాప్తు కోసం సైబర్ క్రైమ్ విభాగానికి కేసు బదిలీ చేసి రీ రిజిస్టర్ చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# విద్యా పరిపాలనలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు విశిష్ట ప్రతిభా పురస్కారం



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 04:** విద్యా పరిపాలనలో విశిష్ట ప్రతిభా పురస్కారం--2026''కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఉత్తర్వులు జారీ చేశారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్, సి సి ఓ లు, సి ఆర్ పి ల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడింది. సెప్టెంబర్ 5న కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ పురస్కారం మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖతో పాటు మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో లభించిన విశిష్ట గుర్తింపు.

# ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 04:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా దుర్గం వనేష్ ఏకగ్రీవ ఎన్నిక



**జననినాదం,వాంకిడి/ ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04:** మండలంలోని ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీ ఎన్నికలు శుక్రవారం మండల ఇన్‌చార్జి జిల్లాపెల్లి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్ష పదవికి దుర్గం వనేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దుర్గం వనేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామస్థాయిలో ఎంఆర్‌పీఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన దుర్గం వనేష్‌ను ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు కొమ్ము శ్యామ్, కర్ర ఆకాష్, నాగరాజ్, రోహిత్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృథా
# మాణిక్‌గూడ కుడికాలువ పనులపై విచారణ జరపాలి

**గ్రామాన్ని కలెక్టర్ సందర్శించాలి : సీపీఎం నాయకులు**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04:** జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మాణిక్‌గూడ గ్రామంలో కుడికాలువ మరమ్మతుల పేరుతో చేపట్టిన పనులపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం నాయకులు గ్రామాన్ని సందర్శించి ఇటీవల చేపట్టిన కుడికాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుడికాలువ మరమ్మతుల పేరుతో లక్షలాది రూపాయలప్రజాధనం దుర్వినియోగమైనట్లు ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలను పట్టించుకోకుండా పనులు చేపట్టడం, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే సమస్య తలెత్తిందన్నారు. ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికే కాలువకు వేసిన మట్టి పూర్తిగా కొట్టుకుపోయిందని తెలిపారు. దీంతో గ్రామంలోని సీసీ రోడ్డు సైతం దెబ్బతిన్నదన్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు ప్రజలకు సౌకర్యం కల్పించేలా ఉండాలే తప్ప, కొందరి ప్రయోజనాల కోసం ప్రజాధనం వృథా చేసేలా ఉండకూడదన్నారు. కుడికాలువ పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే మాణిక్‌గూడ గ్రామాన్ని సందర్శించి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, రాజేందర్, అశోక్, నాయకుడు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనపై వేడెక్కిన రాజకీయం

**కాంగ్రెస్ సంబరాలు.. బీఆర్ఎస్ నిరసన**





**జననినాదం,తిర్యాణి 04:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు ప్రస్తావిస్తుండగా.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, స్థానిక సమస్యలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిర్యాణిలో ఇరుపార్టీలు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. కొమురం భీం చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను ఘనంగా ప్రచారం చేసుకుంటున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలు కాలేదని ఆరోపించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వెయ్యి రోజుల పాలనపై అధికార పక్షం అభివృద్ధి, సంక్షేమాన్ని లెక్కగా చూపిస్తుండగా.. ప్రతిపక్షం హామీల అమలు, స్థానిక సమస్యలను ఎత్తిచూపుతోంది. దీంతో ఇరుపార్టీల కార్యక్రమాలతో తిర్యాణిలో వెయ్యి రోజుల పాలనపై రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# వెయ్యి రోజులైనా.. హామీలు నెరవేరలే..!

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**



**జననినాదం,సిర్పూర్(యు) 04:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, మహిళా విద్యార్థులకు స్కూటీలు 100 రోజుల్లో ఇస్తామని హామీ ఇచ్చి వెయ్యి రోజులు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పి ఆ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొడసం ధర్మారావు, మాజీ ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, సర్పంచులు ఓంప్రకాశ్, శిడం విజయం, ఉపసర్పంచ్ కనక యశోద, తొడసం మధుకర్, మాజీ సర్పంచ్ అర్క నాగోరావు, మండల నాయకులు కోవ నాందేవ్, గేడం యశవంత్, మిశ్రమ నరేశ్, పెదోర్ అర్జున్,



మాడావి మనకు, గేడం మోహన్, ఆంధ్రయ్య, గజానంద్, లక్ష్మణ్‌పటేల్, బుజ్జిరావు, శంకర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఐఫోన్ కోసం గంజాయి దందా..!

**రూ.16 వేల పెట్టుబడి.. రూ.6 లక్షల టార్గెట్..!**

**వైరా క్రాస్‌రోడ్డులో ప్రేమజంట అరెస్ట్**



**జననినాదం, వైరా 04:** ప్రియురాలి పుట్టినరోజుకు ఐఫోన్ కొనివ్వాలనే ఆశతో గంజాయి విక్రయానికి యత్నించిన ప్రేమజంట పోలీసులకు పట్టుబడింది. వైరా ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం మిత్ర చైతన్య (21), హేమలత (20) ఒడిశాలో రూ.16 వేలకు 12 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లో రూ.6 లక్షలకు విక్రయించేందుకు తరలిస్తుండగా వైరా క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. గంజాయి విక్రయానికి సహకరించిన భగవాన్ హంతాల్, కొనుగోలు చేయాల్సిన శశి, నాగులు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. విచారణలో ప్రియురాలి పుట్టినరోజుకు ఐఫోన్ కొనివ్వాలనే ఉద్దేశంతోనే ఈ దందాకు పాల్పడినట్లు చైతన్య అంగీకరించినట్లు వెల్లడించారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**శంకర్ వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి**

**జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్ రావు**

**ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముట్టడి .. నిరాహార దీక్ష**



**జననినాదం,తిర్యాణి,04:** రొంపల్లి అటవీ ప్రాంతంలో మేకలు మేపుతున్న మోడితే శంకర్‌పై ఎలుగుబంట్లు దాడి చేయగా తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడిన మోడితే శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కుల సంఘాల జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం తిర్యాణి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని జేఏసీ నాయకులు ముట్టడించి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకలు మేపుతుండగా ఎలుగుబంట్లు దాడి చేయడంతో శంకర్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులు కూడా గాయపడటంతో విషాదం మరింత పెరిగిందన్నారు. శంకర్ వైద్య ఖర్చులను ప్రభుత్వమే పూర్తిగా భరించడంతోపాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించాలన్నారు. అటవీ ప్రాంతాల్లో ఎలుగుబంట్ల సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు అటవీశాఖ తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వెడ్మ భగవంత్ రావు, శంకర్‌గౌడ్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, బుధబాయి, దశరథం, జుగనక జంగు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంట్ కష్టాలు తీరనున్నాయ్

**సర్పంచ్ జాదవ్ దినేష్**

**దర్మసాగర్‌లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ**



జననినాదం,సిరికొండ 04: దర్మసాగర్, లేండిగూడ గ్రామాల రైతులు, గ్రామస్తులకు విద్యుత్ కష్టాలు త్వరలో తీరనున్నాయని సర్పంచ్ జాదవ్ దినేష్ అన్నారు. దర్మసాగర్ గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శుక్రవారం గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త స్తంభాల ఏర్పాటు పూర్తయితే లో ఓల్టేజీ సమస్య తగ్గడంతో పాటు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందన్నారు. రైతులకు వ్యవసాయ పనుల్లో ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ మంత్రికి ఓ న్యాయం.. రెడ్డి నేతలకు మరో న్యాయమా

**బీసీ సమాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్**

**కాంగ్రెస్ తీరుపై ఆగ్రహం**



**జననినాదం,మంచిర్యాల 04:** బీసీ సామాజికవర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖను ఆమె కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలకు బాధ్యురాలిని చేస్తూ మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తోందని బీసీ సమాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఒక న్యాయం.. రెడ్డి సామాజికవర్గానికి మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని బహిరంగంగా విమర్శించిన నాయకులు పలువురు ఉన్నప్పటికీ వారిపై ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గతంలో పార్టీపై బహిరంగంగా విమర్శలు చేసినా ఆయన విషయంలో ఒకలా.. బీసీ నాయకుల విషయంలో మరోలా వ్యవహరించడం ఏమిటని నిలదీశారు. బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీసీలను ఓట్ల కోసం ఉపయోగించుకుని అధికారం విషయంలో మాత్రం అణగదొక్కే రాజకీయాలను కాంగ్రెస్ విడనాడాలని డిమాండ్ చేశారు. అన్ని సామాజికవర్గాలకు సమాన న్యాయం చేయాలని కోరారు. బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి పార్టీలో జరుగుతున్న పరిణామాలను గమనించాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే నిర్ణయాలను సహించబోమని, న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని, బీసీలను అణగదొక్కే రాజకీయాలకు ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు బియ్యాల సత్తయ్య, జక్కం రవీందర్, పట్టణ నాయకులు వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, ఎండీ షఫీ, కొడుకా మోహన్, పల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్--సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య కొత్త రైలు ప్రారంభం

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో రైల్వే ప్రయాణికులకు శుభవార్త**



**గోదావరిఖని 04:** రైల్వే ప్రయాణికులకు శుభవార్త. సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు కొత్త రైలు సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధితో పాటు మంచిర్యాల, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రాంతాల ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది.

గతంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు లోకల్ రైలు నడపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత రైల్వే అధికారులతో ఈ అంశంపై చర్చించారు. ఎంపీ విజ్ఞప్తికి స్పందించిన రైల్వే శాఖ తాజాగా ఈ రైలు సేవలను ప్రారంభించింది.

రైలు నంబర్ 07235 సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వైపు ప్రయాణించనుండగా, రైలు నంబర్ 07236 సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణించనుంది. ఈ కొత్త రైలు సేవ ప్రారంభం కావడంతో ప్రతిరోజూ రాకపోకలు సాగించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ఈ రైలు సేవ అందుబాటులోకి రావడానికి కృషి చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి రైల్వే శాఖతో సమన్వయం చేసి కొత్త రైలు సేవను అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దూది వస్త్రాలతో శివ మల్లన్నస్వామికి అలంకరణ



**జననినాదం, కాగజ్ నగర్ 04:** పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈస్గాంలోని శివాలయంలో శ్రీ శివ మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి లింగరూపాన్ని దూది వస్త్రాలు, నూలు దండలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు బోర కుమార్, మహేందర్, మహేష్ స్వయంగా ప్రత్యేక అలంకరణను చేపట్టారు. శ్రావణ మాస పూజల్లో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకుని తరించారు.

# కన్నెపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జననినాదం,తిర్యాణి 04:** మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడేందుకు శ్రీకృష్ణుడు చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమన్నారు. సంప్రదాయ, సాంస్కృతిక వేడుకలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చిన్నారులు రాధాకృష్ణులు, గొల్లభామల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళలకు రూ.1.40 లక్షల కోట్ల బాకీ...
# కాంగ్రెస్ సర్కార్ పై బిఆర్ఎస్ ఫైర్

**ఆసిఫాబాద్‌జిల్లా కేంద్రంలో వంటా వార్పు తో నిరసన**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04:** రాష్ట్రంలోని మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అనేక హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, మహిళలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం వంటి హామీలను ప్రకటించిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1,40,340 కోట్లు బాకీ పడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. “సిగ్గులేని కాంగ్రెస్ సర్కార్‌ను బారాబర్ అడుగుదాం” అనే నినాదంతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. వంటా వార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నామని, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరి వెంకన్న, సలాం, బాలకృష్ణ, మరుసుకోల సరస్వతీ, యువ నాయకుడు కోవ సాయి నాథ్, రాజంపేట సర్పంచ్ పోషన్నా, ఉప సర్పంచ్ లక్ష్మీ, పార్టీ అధ్యక్షుడు జబోరే రవీందర్, టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, నిస్సార్, సామద, ఇతీష్యం, హకీమ్, సాంగ్డే జీవన్, కిష్టయ్యా, ప్రేమ్, గుండా శ్యామ్, రామచందర్, శ్రీనివాస్, రాజు,భీమేష్, వినోద్, గోపాల్ లక్ష్మణ్, సురేష్, అశోక్, చందు, ఉమ , సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణంలో మార్మోగుతున్న భజన గీతాలు

**జననినాదం, సిరికొండ 04:** శ్రావణ మాసం సందర్భంగా ఆదివాసీ గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కోసుపటేల్‌గూడ భజన బృందం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయ భజన కార్యక్రమాలు ఈసారి కూడా ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. కోసుపటేల్‌గూడతో పాటు రాజంపేట, రీమ్మ, తిమ్మాపూర్, సుంకిడి, రాయిగూడ, పోచంపల్లి, నిజంగూడ తదితర గ్రామాల్లో రాత్రివేళ హనుమాన్ మందిరాల్లో భజన పాటలు ఆలపిస్తున్నారు. శ్రావణ మాసం ప్రారంభం నుంచి పోలాల అమావాస్య వరకు భజనలు నిర్వహించనున్నారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. భజన పాటలతో రాత్రివేళ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు పాల్గొంటున్నారు.



# ఎలుగుబంట్ల దాడి బాధితుడిని ఆదుకోవాలి

**అటవీశాఖ కార్యాలయం ఎదుట జేఏసీ నిరసన**



జననినాదం,తిర్యాణి 04: ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడిన శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తిర్యాణి అభివృద్ధి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం అటవీశాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. దాడి అనంతరం శంకర్‌కు సకాలంలో మెరుగైన వైద్యం అందకపోవడంతో పరిస్థితి విషమించిందని జేఏసీ నాయకులు ఆరోపించారు.

మంచిర్యాల నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి ప్రైవేటు అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో లారీని ఢీకొట్టడంతో శంకర్ కుటుంబ సభ్యులు కూడా గాయపడ్డారని తెలిపారు. వారికి సైతం అటవీశాఖ ఆధ్వర్యంలో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. సుమారు ఐదు గంటలపాటు రాస్తారోకో కొనసాగింది. ఎస్సై సుబ్బారావు ఆందోళన విరమించాలని కోరినా జేఏసీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. అనంతరం అటవీశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించడంతోపాటు అవసరమైతే ప్రైవేటు ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గుణవంత్‌రావు, సభ్యులు వేడ్మ భగవంతురావు, బొమ్మగోని శంకర్‌గౌడ్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, బొమ్మెన దశరథం, జైనేని చంద్రశేఖర్, రంగు లచ్చగౌడ్, కొదురుపాక పవన్‌కుమార్, ఏదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్ 04:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని , వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన ‘సేవా సంకల్ప అభియాన్’ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున ‘సేవా సంకల్ప అభియాన్’ జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిని మల్లేశం పార్టీ శ్రేణులకు సేవా సంకల్పయాన్ ప్రోగ్రాం కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సాయిని మల్లేశం సూచించారు. సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పోలింగ్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కో కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ , సుగుర్తి జగదీశ్వర చారి , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , వైద రామానుజనీ, పుప్పాల రఘు , దండు కొమురయ్య , కరివేద మహీపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ లతోపాటు మండల , జోన్ అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు,కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ డే వెనుక కథేంటీ...

హైదరాబాద్, సెప్టెంబర్ 4: భారతదేశవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని (టీచర్స్ డే) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ ప్రత్యేకమైన రోజు, మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కూడా. ఆయన కోరిక మేరకే ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవంగా జరుపుకోవడం దశాబ్దాలుగా ఆనవాయతీగా వస్తోంది. ఈ సంప్రదాయం వెనుక ఒక ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శిష్యులు, మిత్రులు కొందరు సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించడానికి అనుమతి కోరారు. దానికి ఆయన ఎంతో వినమ్రంగా స్పందించారు. తన పుట్టినరోజును వ్యక్తిగత వేడుకగా కాకుండా దేశంలోని ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా ‘ఉపాధ్యాయ దినోత్సవం’గా జరపాలని సూచించారు. ఆ మహనీయుడి నిరాడంబరత, గురువుల పట్ల ఆయనకున్న అపారమైన గౌరవం ఈ గొప్ప సంప్రదాయానికి నాంది పలికాయి. 1888లో జన్మించిన డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం రాజనీతిజ్ఞుడే కాదు, అంతకుమించి గొప్ప విద్యావేత్త. ఆయన తన జీవితంలో ఎక్కువ కాలాన్ని బోధనకే అంకితం చేశారు.

కలకత్తా యూనివర్సిటీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఆయన ఆచార్యులుగా పనిచేశారు. యువత ఆలోచనలను, తద్వారా సమాజ నిర్మాణాన్ని ఉపాధ్యాయులే సరైన మార్గంలో నడిపించగలరని ఆయన బలంగా విశ్వసించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరిస్తాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన ఈ గొప్ప వారసత్వం, గురువుల ప్రాముఖ్యతను ప్రతి ఏటా మనందరికీ గుర్తుచేస్తూనే ఉంటుంది.

## మిట్టపల్లి గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో ఉట్టి కొట్టి విజయం సాధించిన మిట్టపల్లి తండా యూత్ బాయ్స్!

డిచ్ పల్లి; మిట్టపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో మిట్టపల్లి తండా యువకులు ఉట్టి కొట్టి విజయం సాధించారు. ఉట్టి కొట్టి విజయం సాధించిన సందర్భంలో మిట్టపల్లి గ్రామ వాసులు మరియు పెద్దలు మిట్టపల్లి తండా యువకులకు ఘనంగా సన్మానించారు మరియు దేవుని ఆశీస్సులు ఆశీర్వాదాలు వారిపై ఉండాలని తెలియజేశారు

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460